## క్లుప్తత, గుప్తత, గాఢత కలిగినదే కవిత్వం

- నంది పురస్కార గ్రహీత సాదనాల వెంకటస్వామి నాయుడు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు, రచయితలు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 28 : కవిత్వం ఏ రూపంలో ఉన్నా, అది క్లుప్తత, గుప్తత, గాఢతతో పాటు సామాజిక హితాన్ని కలిగి ఉండాలని ప్రముఖ కవి, సినీ గేయ రచయిత, నంది పురస్కార గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు పేర్కొన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ద్వారా ప్రచురితమైన 94వ పుస్తకం నగనూరి రాజన్న రచించిన 'శ్రీపద మంజీరాలు శ్రీపదాల' సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటస్వామి నాయుడు పుస్తకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. అనంతరం శ్రీ పదాలు రూపకర్త అనుశ్రీ గౌరోజు మాట్లాడుతూ, శ్రీపదాలు సాహిత్య ప్రక్రియను రూపొందించినది తానే అయినా, దానిని అనేక మంది కవులు సొంతం చేసుకొని మరింత ముందుకు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేవీ రాజు, గంప ఉమాపతి, స్తంభంకాడి గంగాధర్, బొమ్మకంటి కిషన్, వేల్పుల కృష్ణారావు, ఉషశ్రీ వెగ్గలం, ఆది విజయలక్ష్మి, నాగవేణి, మాధవి, దార స్నేహలత, కొంటికర్ల లలిత, నీలగిరి అనిత, బుర్ర విజయలక్ష్మి నాగరాజ్, సంపత్ కుమార్, జితేందర్ రావు, శంకర్ లింగం, కుమార్, మఠం సాంబమూర్తి, రాపర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం


సహనను సన్మానిస్తున్న రాంనగర్ మున్నూరుకాపు సంఘం బాధ్యులు

విద్యానగర్, ఏప్రిల్ 28: ఇటీవల యూపీఎస్సీ ఫలితాల్లో ఆల్ ఇండియా 739 ర్యాంక్ సాధించిన కొలనుపాక గీతా, జయశంకర్ ప్రసాద్(అనిల్ పటేల్) దంపతుల కుమార్తె సహనను ఆదివారం రాంనగర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు శ్రీరామ్ నారాయణ, జుట్టు మల్లేశం, టేల పరశురామ్, బోనాల నర్సయ్య, దొగ్గలి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్‌లో ఉద్యోగ మేళాకు స్పందన


ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 28 : జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు మంచి స్పందన వచ్చిందని కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో మెడికో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ కంపెనీ సంస్థ బాధ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించగా, సుమారు 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో ఇందులో 14 మంది ట్రైనీ ఇన్ రెవెన్యూ సైకిల్ మేనేజ్‌మెంట్ ప్రాసెస్ అసోసియేట్స్‌గా ఎంపికైనట్లు కరస్పాండెంట్ వెల్లడించారు. అనంతరం విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమాలు కంపెనీ ప్రతినిధులు సచిన్, అభిలాష్, నవీన్ రెడ్డి, ఇందర్‌దీప్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్ మానకొండూర్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# కేటీఆర్ రోడ్‌షో సక్సెస్

- చొప్పదండిలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం
- కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గాల్లో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాలకు హాజరు


చొప్పదండిలో కేటీఆర్ రోడ్ షోకు హాజరైన ప్రజలు

చొప్పదండి, ఏప్రిల్ 28: చొప్పదండి పట్టణంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఆదివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షో సక్సెస్ అయింది. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రోడ్‌షోలో కేటీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటూ కనిపించారు. కార్యక్రమంలో బోయినపల్లి వినోద్‌కుమార్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్, బీఆర్‌ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి భూపతిరెడ్డి, రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, కౌన్సిలర్ కొత్తూరు మహేశ్, మాడూరి శ్రీనివాస్, వడ్లూరి గంగరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు మాచర్ల వినయ్, డాక్టర్ అమిత్, నలుమాచు రామకృష్ణ, గన్ను శ్రీనివాస్ రెడ్డి, మహేశుని మల్లేశం, దండె కృష్ణ, సీపెల్లి గంగయ్య, కొత్తూరు నరేశ్, చీకట్ల లచ్చయ్య, రావణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గాల్లో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాలకు ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌తో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. నగరంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో జరిగిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ భానుప్రసాద్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్, బీఆర్‌ఎస్ నాయకులు అక్బర్‌హుస్సేన్, లక్ష్మయ్య, వాల రమణారావు, శ్యాంసుందర్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


కరీంనగర్‌లో సమావేశానికి హాజరైన కార్యకర్తలు


కేటీఆర్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న నాయకులు

### 'దేవేందర్ రెడ్డి.. మెజార్టీ రావాలె'


కేటీఆర్‌తో దేవేందర్ రెడ్డి

తిమ్మాపూర్, ఏప్రిల్ 28: అలుగునూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో మానకొండూర్ నియోజకవర్గంలోని బూత్ ఇన్‌చార్జిలతో సమావేశానికి హాజరైన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో తిమ్మాపూర్ మండలం నుంచి మెజార్టీ తీసుకురావాలని సూచించారు. ఎలాంటి సమస్య ఉన్న నేరుగా తనను కలవాలని చెప్పారు. మండలంలో పార్టీ పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తప్పకుండా మెజార్టీ వస్తుందని దేవేందర్ రెడ్డి కేటీఆర్‌కు హామీ ఇచ్చారు.

### మలబార్ గోల్డ్ నాణ్యతకు బ్రాండ్: ఎమ్మెల్యే గంగుల


మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షో రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల

విద్యానగర్, ఏప్రిల్ 28: మలబార్ గోల్డ్ నాణ్యతకు బ్రాండ్ అని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ గీతా భవన్ చౌరస్తాలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షో రూమ్‌ను ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణీహరిశంకర్, కార్పొరేటర్ వాలా రమణారావు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ ప్రతినిధులు, నిర్వాహకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నివేశ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి


ముక్కా నివేశ్ పాడె మోస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్28: వారం క్రితం అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో హుజూరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు ముక్కా కృష్ణమూర్తి మనుమడు డాక్టర్ నవీన్-స్వాతి కుమారుడు ముక్కా నివేశ్(20) అనే ఇంజినీరింగ్ విద్యార్థి మృతిచెందిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారు జామున నివేశ్ మృతదేహం రాగా, అంతిమ యాత్రలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంపీపీ ఇరుమల్ల రాణీసురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత వీ రవీందర్‌రావు ఉన్నారు.

### చేనేత వస్త్రాలను సత్వరమే కొనుగోలు చేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 28 : ఉమ్మడి జిల్లాలో మిగిలి ఉన్న కోట్లాది రూపాయల చేనేత వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే కొనుగోలు చేయాలని చేనేత పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ జనార్దన్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని జ్యోతినగర్‌లో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో 'నేతన్నల ఆత్మహత్యలు - నివారణ' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అటు నిల్వ వస్త్రాలు కొనుగోలు చేయక, ఇటు నేతన్నలకు రాయితీలు విడుదల చేయకపోవడంతో తెచ్చిన అప్పులు తడిసి మోపెడై, వాటిని చెల్లించలేని పరిస్థితుల్లో నేతన్నలు ఆత్మహత్యల బాట పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సమితి సభ్యులు దూడం నాగభూషణం, చింతకింది రమేశ్, లక్ష్మీనారాయణ, పద్మపీఠం అవార్డు గ్రహీత భాస్కర్, ఇప్పకాయల సంతోష్, కోట మహేశ్‌కుమార్‌తో పాటు పలు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆరోగ్య మిత్ర కుటుంబానికి ఆర్థిక సాయం

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఏప్రిల్ 28: ఆరోగ్య మిత్ర ఆంజనేయులు గతేడాది మృతి చెందగా, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల రాష్ట్ర యూనియన్ బాధ్యులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. ఈ నెల 24న ఆంజనేయులు పెద్ద కూతురు వివాహం సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసి రూ.30 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### రజక కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 28: రజక కుల వృత్తిదారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటేడ్ పదవుల్లో రజకులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల కార్యాచరణను మే 5న ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు శంకర్, కొమురయ్య, వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

### సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు చెల్లించాలి

తెలంగాణచౌక్, ఏప్రిల్ 28: ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల్లో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ డిమాండ్ చేశారు. నగరంలోని యూనియన్ కార్యాలయం ముకుందలాల్ మిశ్రాభవనంలో నిర్వహించిన ప్రైవేట్ సెక్యూరిటీగార్డు, వాచ్‌మెన్స్, స్వీపర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అపార్టుమెంట్‌లో పని చేస్తున్న వాచ్‌మెన్లకు విశ్రాంతి గదితోపాటు వారంతరపు సెలవు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కన్నయ్య, ప్రభాకర్, మల్లేశం, రాజయ్య పాల్గొన్నారు.

### 'మోదీ అధికారంలోకి వస్తే కేంద్ర సంస్థలు కనుమరుగు'

తెలంగాణచౌక్, ఏప్రిల్ 28: కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ అధికారంలోకి వస్తే లాభాల బాటలో నడుస్తున్న కేంద్ర సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో తన అనుకూల కార్పొరేట్ కంపెనీలకు విక్రయిస్తారని ప్రజామిత్ర ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ ఆరోపించారు. నగరంలోని ప్రజామిత్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే రూ.60లక్షల కోట్ల విలువ చేసే కేంద్ర సంస్థలను కేవలం రూ. 6లక్షల కోట్లకు కార్పొరేట్ సంస్థలకు విక్రయించినట్లు చెప్పారు. అలాగే రాజ్యాంగ సవరణ చేయడం కోసమే పార్లమెంట్‌లో 400 సీట్లు గెలువాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్నదని ఆరోపించారు. ప్రజలు ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు.

### అనుమతి లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 28 : అనుమతి లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్‌ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు సంద గణేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నగర నాయకుడు తిరుపతి అధ్యక్షతన జరిగిన సంఘం ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ, కొన్ని పాఠశాలల యజమాన్యాలు తమ ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేస్తూ ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. వీటిపై ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించపోవడంతో తాము ప్రత్యక్ష ఆందోళనలను సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఇక్కడ కుమార్, నవీన్, తిరుపతి, మహేశ్, అఖిల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### మేడేను జయప్రదం చేయాలి

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 28: మేడేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్ కోరారు. ఆదివారం బొమ్మకల్‌లో కార్మికులతో కలిసి మేడేకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


తిమ్మాపూర్ రూరల్: మన్నెంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


నగరంలోని 33వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ సతీమణి మాధవి, ఎమ్మెల్యే సతీమణి రజిత, మేయర్ సతీమణి అపర్ణ

## జోరందుకున్న ప్రచారం

- గడపగడపకూ వెళ్లి ఓటు అభ్యర్థించిన బీఆర్‌ఎస్ శ్రేణులు


చిగురుమామిడి: రేకొండలో మాట్లాడుతున్న హర్షిణి

తిమ్మాపూర్ రూరల్/ గంగాధర/ మానకొండూర్ రూరల్/ చిగురుమామిడి, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండడంతో బీఆర్‌ఎస్ ప్రచారం జోరందుకున్నది. ఆదివారం జిల్లాలోని వివిధ గ్రామాల్లో పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లిన నాయకులు, కార్యకర్తలు ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో సీనియర్ నాయకులు మున్ననూరు గోవిందరావు, నార్ల అశోక్, నాంపల్లి శంకర్, సుధగోని సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గంగాధర మండలంలోని బూరుగుపల్లి, నారాయణపూర్, కాసారం గ్రామాల్లో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మాజీ సర్పంచులు వేముల దామోదర్, ఎండీ నజీర్, ముక్కెర మల్లేశం, నాయకులు దూలం శంకర్‌గౌడ్, నాగారపు సత్యనారాయణ, గర్వందుల పరశురాములు, గడ్డం స్వామి, పొన్నం రాములు, లంక హరిబాబు, దూలం బాలాగౌడ్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆదేశాల మేరకు పార్టీ గ్రామాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేసి, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అడప శ్రీనివాస్, గట్టు శ్రీధర్, కడారి రమేశ్, పెద్దపల్లి బ్రహ్మం, కొత్తిరెడ్డి సంపత్ రెడ్డి, సంపత్, సాదినేని సుధాకర్, పింగిళి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలంలోని రేకొండ, గాగిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన కోడలు డాక్టర్ బోయినపల్లి హర్షిణి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత, జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, గ్రామాధ్యక్షుడు బిల్ల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ కొత్తూరు సంధ్య, సన్నీల్ల వెంకటేశం, రాజేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గంగాధర: బూరుగుపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

#### నగరంలో వినోద్‌కుమార్ సతీమణి ప్రచారం

కార్పొరేషన్, ఏప్రిల్ 28: కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి మాధవి ఆదివారం నగరంలోని 33వ డివిజన్‌లో ఎమ్మెల్యే కమలాకర్ సతీమణి గంగుల రజిత, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు సతీమణి అపర్ణతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ నియోజవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే సత్తా వినోద్‌కుమార్‌కు ఉందని స్పష్టం చేశారు. కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి సాధించాలంటే కారు గుర్తుకు ఓటేసి ఆయనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.


మానకొండూర్ రూరల్: కొండపల్కలలో..


మానకొండూర్: ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళనంలో జడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థులు


శంకరపట్నం: ఆత్మీయ సమ్మేళనంలో తాడికల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

మానకొండూర్, ఏప్రిల్ 28: మానకొండూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో (బాలురు) 1973-74 విద్యాసంవత్సరం పదోతరగతి చదువుకున్న విద్యార్థుల అపూర్వ ఆత్మీయ స్వర్ణోత్సవ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పాఠశాలలో చదివి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా 50 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకున్నారు. పాఠశాలలో చదివిన రోజులను గుర్తుకు తెచ్చుకుని రోజంతా సరదాగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయుడు ఠాకూర్ జయప్రకాశ్‌సింగ్‌ను ఘనంగా సన్మానించారు. తాము చదుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ కవి, రచయిత బుర్ర మధుసూదన్‌రెడ్డి, చాణక్య పాఠశాల కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ హాజరుకాగా, కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, రిటైర్డ్ ఎంఈవో పురుషోత్తం, పూర్వ విద్యార్థులు గంప రాజేంద్ర ప్రసాద్, కొడిత్యాల మల్లేశం, మడుపతి నరేందర్, ఎం రామయ్య, ఎన్ విజయలక్ష్మి, వింధ్యారాణి, గుర్రం చంద్రమౌళి, ఉండింటి అంజయ్య, ఉండింటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం, ఏప్రిల్ 28: మొలంగూర్ హైస్కూల్‌లో 1992-93 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు గొల్లపల్లె శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. పూర్వ విద్యార్థులు వేణుగోపాలాచారి, రమేశ్, శౌహదలి, శ్రీనివాస్, వెంకటాద్రి, వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తమకు విద్య నేర్పిన గురువులు రవీందర్, రామస్వామి, రాంచంద్రం, అనంతరాంను ఘనంగా సత్కరించారు. ఆటపాటలతో సందడి చేశారు.

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 28: పట్టణంలోని శిశుమందిర్‌లో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్లెపు సుధాకర్‌రావు, ఆగయ్య, శ్రీకాంత్, కర్రె సదాశివ, శోభ, హుస్సేన్, పూర్వ విద్యార్థులు భరత్, పిట్టల శ్రీనివాస్, ప్రదీప్, సతీశ్, జైపాల్, సృజన, రవి కిరణ్, భాస్కర్ పాల్గొన్నారు.

గన్నేరువరం, ఏప్రిల్ 28: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, గురు భక్తిని చాటారు.